# اَلْمَمْنُوعَاتُ فِي الصَّلَاةِ

# 18. నమాజులో నిషేధిత విషయాలు

**మతసిద్ధాంతం 265 :** నమాజులో నడుము మీద చేయిపెట్టుట నిషేధము.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: نَهٰى رَسُولُ اللّٰهِ ﷺ عَنِ الْخَصْرِ فِي الصَّلَاةِ. مُتَّفَقٌ عَلَيْهِ.

హజ్రత్ అబుహురైరా (రజి) గారు ఇలా వక్కాణించారు. దైవప్రవక్త (స.అ.సం.) గారు నమాజు నందు నడుము మీద చేతులు పెట్టుటను నివారించారు. (బుఖారి, ముస్లిం)

**మతసిద్ధాంతం 266 :** నమాజులో వ్రేళ్ళు విరచరాదు. ఒక చేతి వ్రేళ్ళు మరోచేతి వ్రేళ్ళలో కలుపరాదు. సిద్ధాంతము 50 చూడండి.

**మతసిద్ధాంతం 267 :** నమాజులో వీలైనంత వరకు ఆవలింత రాకుండా చూడవలెను.

عَنْ أَبِي سَعِيدٍ الْخُدْرِيِّ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللّٰهِ ﷺ: إِذَا تَثَاءَبَ أَحَدُكُمْ فِي الصَّلَاةِ فَلْيَكْظِمْ مَا اسْتَطَاعَ فَإِنَّ الشَّيْطَانَ يَدْخُلُ. رَوَاهُ مُسْلِمٌ.

హజ్రత్ అబుసఈద్ ఖుద్రీ (రజి) గారి ఉల్లేఖన : మహాప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ప్రబోధించారు. "నమాజ్‌లో ఎవరికైనా ఆవలింపు వచ్చినచో అతడు తన శక్తి మేరకు దానిని నివారించవలయును. ఎందుకనగా ఆ సమయమున షైతాను నోటిలో ప్రవేశించును. (ముస్లిం)

**మతసిద్ధాంతం 268 :** నమాజులో దృష్టిని ఆకాశము వైపు ఎత్తుట నిషేధము.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللّٰهِ ﷺ: لَيَنْتَهِيَنَّ أَقْوَامٌ عَنْ رَفْعِهِمْ أَبْصَارَهُمْ عِنْدَ الدُّعَاءِ فِي الصَّلَاةِ إِلَى السَّمَاءِ أَوْ لَيُخْطَفَنَّ أَبْصَارُهُمْ. رَوَاهُ مُسْلِمٌ.

https://teluguislam.net

హ॥జత్ అబుహురైరా (రజి) గారు ఇలా అంటున్నారు. మహా ప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ప్రబోధించారు. "ప్రజలు నమాజు నందు తమ దృష్టిని ఆకాశము వైపునకు ఎత్తుటను మాని వేయవలయును. లేనిచో వారి చూపులు హరించి వేయబడును. (ముస్లిం)

**మతసిద్ధాంతం 269 : నమాజులో ముఖము కప్పుకొనుట నిషేధము**

**మతసిద్ధాంతం 270 : నమాజులో సదల్ చేయుట నిషేధము.**

సదల్ అనగా భుజాల మీదనుండి గుడ్డ రెండు కొనలు భూమిపై వ్రేలాడనిచ్చుట.

సదల్ గురించి సిద్ధాంతం 60 క్రింద హదీసు చూచుకొనుడు.

**మతసిద్ధాంతం 271 : నమాజులో గుడ్డలు సవరించుట లేక వెంట్రుక సవరించుకొనుట లేక అనవసరమైన కదలికలు చేయుట నిషేధము.**

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللّٰهُ عَنْهُمَا عَنِ النَّبِيِّ ﷺ قَالَ : أُمِرْتُ أَنْ أَسْجُدَ عَلٰى سَبْعَةِ أَعْظُمٍ وَلَا أَكُفَّ شَعْرًا وَلَا ثَوْبًا . رَوَاهُ الْبُخَارِيُّ .

హ॥జత్ అబ్దుల్లాహ్‌బిన్ అబ్బాస్ (రజి) గారి ఉల్లేఖన : మహా ప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ప్రబోధించారు, "నాకు ఏడు అంగములపై సజ్దా చేయుటకు ఆదేశించబడినది. మరియు నమాజులో గుడ్డలను మరియు వెంట్రుకలను సవరించకూడదనియు ఆదేశించబడినది. (బుఖారీ)

**మతసిద్ధాంతం 272 : సజ్దా ప్రదేశము నందలి రాళ్ళను మాటిమాటికి జరుపుట నిషేధము.**

عَنْ أَبِيْ ذَرٍّ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللّٰهِ ﷺ : إِذَا قَامَ أَحَدُكُمْ إِلَى الصَّلَاةِ فَلَا يَمْسَحِ الْحَصٰى فَإِنَّ الرَّحْمَةَ تُوَاجِهُهُ . رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَأَبُوْدَاوٗدَ

హ॥జత్ అబూజర్ (రజి) ఇలా అంటున్నారు. దైవప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ఆదేశించారు. "ఏ వ్యక్తి ఐనా నమాజు కొరకు నిలబడితే అతడు తాను సజ్దా చేయు స్థలమునుండి రాయిరప్పలను జరపకూడదు. ఎందుకనగా నమాజు చదువు వ్యక్తి ముందు అల్లాహ్ కరుణ ఉంటుంది. (అహ్మద్, అబుదావూద్)

https://teluguislam.net

**మత సిద్ధాంతం 273 : నమాజు స్థితిలో కళ్ళు మూసుకోవడం అభిలషణీయముకాదు.**

మతసిద్ధాంతం 274 : నమాజులో అటు ఇటు చూచుట నిషేధము.

عَنْ أَبِي ذَرٍّ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ : لَا يَزَالُ اللّٰهُ مُقْبِلًا عَلَى الْعَبْدِ فِيْ صَلَاتِهٖ مَا لَمْ يَلْتَفِتْ فَإِذَا صَرَفَ وَجْهَهٗ اِنْصَرَفَ عَنْهُ. رَوَاهُ أَحْمَدُ وَالنَّسَائِيُّ وَأَبُوْ دَاوُدَ.

హజ్రత్ అబూజర్ (రజి) గారు అంటున్నారు. దైవప్రవక్త (స.అ.సం.) గారు ఇలా వక్కాణించారు. "అల్లాహ్ తన భక్తుడు నమాజు చేయునప్పుడు బాగుగా గమనిస్తూ ఉంటాడు. భక్తుడు తన ధ్యానమును దైవము నుండి మరల్చుకుంటే అల్లాహ్ కూడా అతని నుండి తన ముఖమును మరల్చుకుంటాడు. (అహ్మద్, నసాయి మరియు అబుదావూద్)

మతసిద్ధాంతం 275 : దిండు మీద సజ్దా చేయుట లేక పరుపుపై నమాజు చేయుట నిషేధము.

మతసిద్ధాంతం 276 : సైగలతో నమాజు చేయునప్పుడు రుకూ కంటే సజ్దాలో తలను ఎక్కువగా వంచవలెను.

عَنْ جَابِرٍ رَضِيَ اللّٰهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ لِمَرِيْضٍ صَلّٰى عَلٰى وِسَادَةٍ فَرَمٰى بِهَا وَقَالَ: صَلِّ عَلَى الْأَرْضِ إِنِ اسْتَطَعْتَ وَإِلَّا فَأَوْمِ إِيْمَاءً وَاجْعَلْ سُجُوْدَكَ أَخْفَضَ مِنْ رُكُوْعِكَ رَوَاهُ الْبَيْهَقِيُّ بِسَنَدٍ قَوِيٍّ وَلٰكِنْ صَحَّحَ أَبُوْ حَاتِمٍ وَقْفَهٗ.

హజ్రత్ జాబిర్ (రజి) గారు ఇలా ఉల్లేఖించారు. ఒక రోగి దిండు మీద నమాజు చేయుచుండెను. మహా ప్రవక్త (స.అ.సం.) గారు దిండును దూరముగా జరిపి ఇలా పలికిరి. "వీలైనంతవరకు నమాజు భూమి మీద చేయుము. (ఒకవేళ రోగము వలన భూమి మీద సజ్దా) చేయలేకుండిన సైగలతో పూరించుము. అప్పుడు రుకూ కంటే ఎక్కువగా సజ్దాలో తలవంచవలయును. (బైహఖీ మరియు అబుహాతిమ్ దీనిని సహీహ్‌యని వివరించిరి)

https://teluguislam.net